అద్దె భవనాల్లో అంగన్‌వాడీలు

- ఆరు బయటే పోషకాహారం అందజేత
- ఆటస్థలం లేక చిన్నారుల ఇబ్బందులు

పెద్దవంగర: చిన్నారుల భవిష్యత్ వికసించాలని ప్రభుత్వం అంగన్‌వాడీ కేంద్రాలను ఏర్పాటు చేసింది. చిన్నారులకు పౌష్టికారం అందించడంతోపాటు ఆటపాటలతో నేర్చుకునే వాతావరణాన్ని కల్పించేందుకు పూర్వ ప్రాథమిక విద్యను ప్రవేశపెట్టింది. వారి సృజనాత్మకత వికసించాలన్నదే ప్రభుత్వ లక్ష్యం. ఇందుకోసం ప్రతి ఏడాది కోట్లాది రూపాయలను ఖర్చు చేస్తుంది. అయితే క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ లోపంతో ఈ కేంద్రాల అసలు ఉద్దేశం కొంత వరకు వృథా అవుతుందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. అంగన్‌వాడీల్లో విధులు నిర్వహించే టీచర్లు పని ఒత్తిడితోపాటు సరైన ఆటస్థలం లేక అద్దె గదుల్లో ఆటపాటలపై అంత శ్రద్ధ చూపించలేకపోతున్నారు.

42అంగన్‌వాడీ కేంద్రాలు..

మండలంలోని ఐసీడీఎస్ పరిధిలో 42 అంగన్‌వాడీ కేంద్రాలు ఉన్నాయి. అద్దెభవనాలు 08, సొంత భవనాలు 13, ఇతర భవనాలు 21 ఉండగా దాదాపు గర్భిణులు 110, బాలింతలు 118, 0నుంచి 6ఏళ్ల పిల్లలు 1,279 మందికి ఐసీడీఎస్ ద్వారా సేవలు అందిస్తున్నారు. అంగన్‌వాడీ కేంద్రాలకు సొంతగూడు లేక కేంద్రాలకు వచ్చే చిన్నారులు, గర్భిణులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మండలంలో 29 కేంద్రాల్లో భవన సదుపాయాలు లేక చిన్నారులు, గర్భిణులు, బాలింతలు చాలీచాలని గదుల్లో కూర్చోలేక ఆరు బయటే ఉంటున్నారు. చిన్నారులకు ఆటస్థలం లేక ఇబ్బందులు పడుతున్నారు. పౌష్టికాహారం సైతం ఆరు బయటే అందిస్తున్నారు. వర్షాలు కురిసినప్పుడు అద్దె ఇళ్లలో సరుకులు, రికార్డులను భద్రపరిచేందుకు నిర్వాహకులు అవస్థలు పడుతున్నారు. చాలా కేంద్రాల్లో టాయిలెట్లు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. టాయిలెట్లు ఉంటే నీటి సౌకర్యం ఉండదు. నీటి సౌకర్యం ఉన్న చోట మరుగుదొడ్లు ఉండవు. కొన్ని ప్రభుత్వ పాఠశాల్లో నిర్వహిస్తున్న కేంద్రాలు సైతం వంట గదుల్లో కొనసాగుతున్నాయి అంటే పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు.



బీసీతండాలో పాఠశాల వంటగదిలో కొనసాగుతున్న అంగన్‌వాడీ కేంద్రం



ఆరు బయట బోధన చేస్తున్న అంగన్‌వాడీ టీచర్

మెరుగైన వసతులు కల్పిస్తాం..



ప్రభుత్వ ఆశయానికి అనుగుణంగా అంగన్‌వాడీ కేంద్రాల అభివృద్ధికి కృషి చేస్తాం. ప్రైవేట్ స్కూళ్లకు దీటుగా నూతన భవనాలను నిర్మించుకుని ఆటలు ఆడుకునేందుకు అనువైన స్థలం కేటాయిస్తాం. సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లా.

– శోభ, ఐసీడీఎస్ సూపర్ వైజర్, పెద్దవంగర

ఓట్ల దోపిడీకి పాల్పడిన కేంద్ర ప్రభుత్వం

మహబూబాబాద్ రూరల్: కేంద్ర ప్రభుత్వం ఎన్నికల కమిషన్‌ను అడ్డం పెట్టుకుని అక్రమ ఓట్లు సృష్టించి, అధికారాన్ని చేజిక్కించుకోవాలని కుట్రలు చేస్తుందని జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు అజ్మీరా సురేష్ నాయక్ విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం చేస్తున్న ఓటు చోరీకి వ్యతిరేకంగా లోకసభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ పోరాటానికి మద్దతుగా యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో శుక్రవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రాంపెల్లి నవీన్, గండు కార్తీక్ గౌడ్, బానోత్ సుందర్ నాయక్, అజ్మీరా కిషన్, వీరన్న పాల్గొన్నారు.



ప్రజలకు అవగాహన కల్పిస్తున్న సురేష్ నాయక్

బాధిత కుటుంబాలను ఆదుకోవాలి



నిరసన తెలుపుతున్న నాయకులు, బాధితులు

నెహ్రూసెంటర్: జిల్లా కేంద్రంలో నూతన రైల్వే లైన్ పనుల అభివృద్ధి వల్ల ఇళ్లను కోల్పోయిన బాధిత కుటుంబాలను ఆదుకుని ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని సీపీఐ మాజీ మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ బి.అజయ్‌సారథిరెడ్డి అన్నారు. భూ నిర్వాసితులతో కలిసి శుక్రవారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇళ్లు కోల్పోయిన బాధితులను ఆదుకోకుంటే ఈనెల 15న జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహిస్తామని తెలిపారు. కార్యక్రమంలో బాధితులు గాడిపెల్లి సతీష్, వల్లభనేని యాదగిరి, నాగేశ్వర్‌రావు, సమ్మయ్య, సమీర్, చాంద్‌పాష, బేగం, అక్బర్, శంషుద్దీన్, నాయకులు పెరుగు కుమార్, వెలుగు శ్రావణ్, మెతుకు కుమార్, నూనావత్ బాలు పాల్గొన్నారు.

బొడ్డెమ్మ వేడుకలు ప్రారంభం



నెల్లికుదురు ఇనుగుర్తి మండలం చిన్ననాగారంలో..



గూడూరు శ్రీలక్ష్మీనారాయణస్వామి దేవాలయంలో..

9రోజులపాటు నిర్వహించే బొడ్డెమ్మ పండుగ వేడుకలను గ్రామాల్లో మహిళలు అత్యంత భక్తిశ్రద్ధలతో శుక్రవారం ప్రారంభించారు. – నెల్లికుదురు/గూడూరు

క్లుప్తంగా

ట్రాఫిక్ ఇబ్బంది లేకుండా వ్యాపారం చేసుకోవాలి

మహబూబాబాద్ రూరల్: చిరు వ్యాపారులు ట్రాఫిక్ ఇబ్బంది లేకుండా వ్యాపారాలు చేసుకోవాలని టౌన్ సీఐ గట్ల మహేందర్ రెడ్డి అన్నారు. పట్టణ పరిధిలోని నర్సంపేట బైపాస్ జంక్షన్‌లో వ్యాపారం చేస్తున్న షాపు యజమానులు, రోడ్డుకు ఇరువైపులా ఫుట్‌పాత్‌పై వ్యాపారాలు నిర్వహిస్తున్న చిరువ్యాపారులతో సీఐ శుక్రవారం మాట్లాడారు. కార్యక్రమంలో టౌన్ ఎస్సై ప్రశాంత్ బాబు, బ్లూకోట్స్ సిబ్బంది పాల్గొన్నారు.

హమాలీల నిరసన

నర్సింహులపేట: యూరియా బస్తాలు, కూపన్ల పంపిణీలో సీఐ శంకర్‌నాయక్ హమాలీలపై శుక్రవారం ఉదయం అసభ్యకర పదజాలంతో, దురుసుగా ప్రవర్తించడంతో హమాలీలు పనులు బంద్ చేసి ఆందోళన చేసిన ఘటన నర్సింహులపేట మండల కేంద్రంలోని పీఏసీఎస్ కార్యాలయం ఎదుట జరిగింది. డీఎస్పీ గంద్రాతి మోహన్ విచ్చేసి హమాలీలతో మాట్లాడి, నచ్చచెప్పి బస్తాల పంపిణీని ప్రారంభం చేశారు. రైతులు యూరియా బస్తాల కోసం కూపన్లు, బస్తాల పంపిణీలో రైతులు క్యూలో ఉన్న సెంటర్లను తనిఖీల్లో భాగంగా శుక్రవారం నర్సింహులపేట పీఏసీఎస్ సెంటర్‌ను ఎస్పీ సుధీర్ రామ్‌నాథ్ కేకన్ తనిఖీ చేశారు.

జీపీఓల బాధ్యతల స్వీకరణ

నెల్లికుదురు/దంతాపల్లి/కురవి: ప్రభుత్వం నూతనంగా నియమించిన గ్రామ పాలనా అధికారులు శుక్రవారం బాధ్యతలు స్వీకరించినట్లు తహసీల్దార్లు తెలిపారు.

సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన



డోర్నకల్: మండలంలోని తహసీల్దార్ బంజర గ్రామ ఎస్సీ కాలనీలో రూ.20లక్షల ఎస్సీ కార్పొరేషన్ నిధులతో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు కాలా సుమేర్ చంద్‌జైన్, నాయకులు బొల్లం ఐలయ్య, వడ్డె వెంకన్న, వెంకటరెడ్డి, అయోధ్య రామయ్య పాల్గొన్నారు.

కానిస్టేబుల్‌కు సన్మానం

కేసముద్రం: యూరియా లోడ్‌తో వచ్చిన లారీ డ్రైవర్ మద్యం మత్తులో లారీ నడపలేని పరిస్థితి ఉండటంతో, అప్పటికే గంటల తరబడిగా ఎదురుచూస్తున్న రైతుల కోసం మండలంలోని ఉప్పరపల్లి గ్రామం నుంచి కల్వల గ్రామ సొసైటీ సెంటర్ వరకు బ్లూకోట్ కానిస్టేబుల్ ఎండి.అలీమ్ ఆ యూరియా లారీని డ్రైవింగ్ చేసి గురువారం తీసుకెళ్లిన విషయం తెలిసిందే. ఈ మేరకు శుక్రవారం కల్వల గ్రామంలోని సొసైటీకి పరిశీలించేందుకు వచ్చిన ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ అలీమ్‌ను సన్మానించారు. ఎస్సై మురళీధర్‌రాజు, అధికారులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

జాతీయస్థాయి పోటీలకు ఎంపిక

కురవి: మండల కేంద్రంలోని నాగార్జున విద్యాలయానికి చెందిన విద్యార్థులు జాతీయస్థాయి రోప్ స్కిప్పింగ్ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రిన్సిపాల్ రవి తెలిపారు. జాతీయ స్థాయికి ఎంపికైన విద్యార్థులను శుక్రవారం పాఠశాలలో అభినందించారు. పాఠశాలకు చెందిన బాలికలు మీనాక్షి, హన్విక, చందన, ఐశ్వర్య, వినూత్న, స్వాతిక, శ్రావణి, అవంతిక, హేమలతలు ప్రతిభ కనపరిచి జాతీయస్థాయికి ఎంపికైనట్లు తెలిపారు.

ఎస్‌జీఎఫ్ క్రీడా ఎంపికలు

డోర్నకల్: ఈనెల 17న చిలుకోడు జెడ్పీహెచ్ఎస్‌లో మండలస్థాయి ఎస్‌జీఎఫ్ క్రీడా ఎంపికలు నిర్వహించనున్నట్లు ఎంఈఓ ఆంగోత్ లక్ష్మానాయక్, ఎంఎస్‌డీఓ కె.రవికుమార్ తెలిపారు. శుక్రవారం మాట్లాడుతూ.. 17న చిలుకోడు జెడ్పీహెచ్ఎస్‌లో అండర్–14, అండర్–17 బాయ్స్ అండ్ గర్ల్స్ వాలీబాల్, ఖోఖో, కబడ్డీ పోటీలకు సంబంధించి మండల స్థాయి ఎంపికలు నిర్వహించనున్నట్లు తెలిపారు. క్రీడా పోటీల్లో పాల్గొనే విద్యార్థులు స్టడీ సర్టిఫికెట్, ఆధార్ కార్డుతో హాజరు కావాలని సూచించారు.

విద్యుత్ ప్రమాదాల నివారణకు చర్యలు

డోర్నకల్: విద్యుత్ ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని విద్యుత్ శాఖ ఎస్ఈ విజయేందర్‌రెడ్డి తెలిపారు. స్థానిక గాంధీ సెంటర్‌లో శుక్రవారం విద్యుత్ వినియోగం, ప్రమాదాలపై నిర్వహించిన అవగాహన సదస్సులో ఎస్ఈ మాట్లాడుతూ.. ఇళ్లల్లో గృహోపకరణాలు, పరికరాలకు సరైన ఎర్తింగ్ చేయించాలని సూచించారు. రైతులు వ్యవసాయ బావుల వద్ద విద్యుత్ వినియోగానికి సంబంధించి జాగ్రత్తలు పాటించాలని సూచించారు. స్టార్టర్లకు తప్పనిసరిగా ఎర్తింగ్ చేయించాలని కోరారు. కార్యక్రమంలో డీఈ విజయ్, ఏడీఈ రమేష్, ఏఈ కిరణ్, సమేర్‌చంద్‌జైన్, హన్మంతరావు, నానియాదవ్ పాల్గొన్నారు.

డైలీవేజ్ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలి

మహబూబాబాద్ అర్బన్: గిరిజన ఆశ్రమ పాఠశాలలో, హాస్టళ్లలో ఎన్నో ఏళ్లుగా విద్యార్థులకు వంటశాల, మరుగుదొడ్లు, పరిసరాల పరిశుభ్రం చేస్తున్న కాంటినిజెంట్ వర్కర్లను రెగ్యులరైజ్ చేయాలని గిరిజన ఆశ్రమ పాఠశాల సీఆర్టీయూల జిల్లా అధ్యక్షుడు జి.హరికిషన్ అన్నారు. జిల్లా కేంద్రంలోని ఏటీడీఓ కార్యాలయం ఎదుట శుక్రవారం సమ్మె నిర్వహించాగా జిల్లా సీఆర్టీయూ సంఘం నాయకులు సంఘీభావం తెలిపారు. ఈసందర్భంగా హరికిషన్ మాట్లాడుతూ.. పర్మినెంట్, టైం స్కేల్ చేయాలని, కలెక్టర్ గెజిట్ ప్రకారం జీతాలు చెల్లించాలన్నారు. మృతి చెందిన వర్కర్ల కుటుంబ సభ్యులకు పని కల్పించాలన్నారు. కార్యక్రమంలో హలావత్ లింగ్య, సోలం నాగరాజు, అక్బర్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

గార్ల: గార్ల ఆశ్రమ పాఠశాలలో కాంట్రాక్ట్ పద్ధతిపై పనిచేస్తున్న వర్కర్లు శుక్రవారం పాఠశాల ఎదుట శుక్రవారం నిరహార దీక్ష చేపట్టారు. కార్యక్రమంలో సీఐటీయూ మండల కన్వీనర్ కందునూరి శ్రీనివాసరావు, వీరన్న, సత్యం, నరసింహారావు, వెంకటేశ్వర్లు, బాబూరావు పాల్గొన్నారు.

కురవి: మండల కేంద్రంలోని గిరిజన బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాలలో పనిచేసే డైలీవేజ్, కాంటినిజెంట్ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ వర్కర్లు శుక్రవారం పాఠశాల గేట్ ఎదుట నిరవధిక సమ్మెకు దిగారు.



మహబూబాబాద్ అర్బన్: దీక్షలో పాల్గొన్న కార్మికులు

సంఘాలను మభ్యపెడుతున్న ప్రభుత్వం



హెచ్ఎంలను సన్మానిస్తున్న సంఘం బాధ్యులు

మహబూబాబాద్ అర్బన్: రాష్ట్ర ప్రభుత్వం చర్చల కమిటీ పేరుతో కాలయాపన చేస్తూ ఉపాధ్యాయ సంఘాలను మభ్యపెడుతున్నదని టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు బలాష్టి రమేష్ అన్నారు. జిల్లా కేంద్రంలోని టీపీటీఎఫ్ సంఘ కార్యాలయంలో శుక్రవారం పీఎస్ హెచ్‌ఎంలుగా పదోన్నతులు పొందిన హెచ్‌ఎంలను సంఘం బాధ్యులు సన్మానించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఉపాధ్యాయులు సీపీఎస్ రద్దు, అన్ని డీఏల మంజూరు, మెరుగైన పీఆర్‌సీ, ఫిట్మెంట్, 317 జీఓ లోపాల సవరణ తదితర సమస్యల గురించి ఇచ్చిన హామీలను నెరవేరలేదన్నారు. వెంటనే హామీలు అమలు చేయాలన్నారు. ఈ సమావేశంలో అనిత, వేణుగోపాల్, రమేష్, కృష్ణమూర్తి, శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, సుధారాణి, శ్రీను, ఉప్పలయ్య పాల్గొన్నారు.

ప్రశాంతంగా యూరియా పంపిణీ

కురవి: సీరోలు మండల కేంద్రంతోపాటు కురవి, నేరడ గ్రామాల్లో శుక్రవారం రైతులకు యూరియా పంపిణీ చేశారు. ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోలేదు. అన్నిచోట్ల ప్రశాంతంగా యూరియా పంపిణీ చేశారు. పంపిణీని ఎస్పీ సుధీర్‌రాంనాథ్ కేకన్ పరిశీలించారు.

దంతాలపల్లి: మండలకేంద్రంలో యూరియా బస్తాల పంపిణీ భేష్ అని ఎస్పీ రాంనాథ్ కేకన్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని రైతువేదిక వద్ద యూరియా పంపిణీ పరిశీలించారు.

నేడు యూరియా పంపిణీ ఉండదు

మహబూబాబాద్ రూరల్: మహబూబాబాద్ మండలంలో యూరియా పంపిణీ శనివారం ఉండదని మండల వ్యవసాయ అధికారి నారెడ్డి తిరుపతిరెడ్డి శుక్రవారం తెలిపారు. టోకెన్లు ఎప్పుడు జారీచేస్తామనే తదుపరి సమాచారం తెలియజేస్తామన్నారు.



కురవి: నేరడలో ఏఈఓ మాట్లాడుతున్న ఎస్పీ

యువతి అదృశ్యం.. కేసు నమోదు



హర్షిత

గార్ల: మండలంలోని గుంపెళ్లగూడెం గ్రామానికి చెందిన ఎద్దు హర్షిత అనే యువతిపై అదృశ్యం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ఎస్‌కె రియాజ్‌పాషా శుక్రవారం తెలిపారు. వివరాలిలావున్నాయి. హర్షిత ఇంటర్ పూర్తి చేసి ఇంటి వద్దనే ఉంటుంది. ఈనెల 10న ఇంట్లో ఎవరికి చెప్పకుండా వెళ్లిపోయింది. బంధువుల ఇళ్లలో ఆచూకీ లభ్యం కాలేదు. తల్లి నీరజ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పేర్కొన్నారు.

కోతుల దాడిలో ఏడుగురికి గాయాలు

డోర్నకల్: మండలంలోని చిలుకోడు గ్రామంలో కోతుల దాడిలో ఏడుగురికి గాయాలయ్యాయి. గ్రామంలోని బీసీ కాలనీలో శుక్రవారం జరిగిన కోతుల దాడిలో మంద వీరయ్య, ఎర్రసంగి జయమ్మ, వేముల ఏసు, మంద హుస్సేన్, ఎర్రసంగి వెంకటమ్మ, ఎలమద్ది రాములమ్మ, కాసాని ఉపేందర్‌కు గాయాలయ్యాయి.

అనారోగ్యంతో మహిళ మృతి

పెద్దవంగర: అనారోగ్యంతో బాధపడుతున్న ఓ మహిళా మృతి చెందిన సంఘటన మండల పరిధిలో శుక్రవారం చోటుచేసుకుంది. ఎస్సై క్రాంతికిరణ్ తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని కాన్వాయిగూడెం గ్రామానికి చెందిన తాందాల కళ్యాణి (30) ఇటీవల జ్వరంతో బాధపడుతండగా తొర్రూరులోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తీసుకెళ్లారు. చికిత్స పొందుతూ మృతి చెందింది. మృతిరాలికు ముగ్గురు సంతానం. భర్త సతీష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

కారు ఢీకొని ఆవు..

మహబూబాబాద్ రూరల్: కారు ఢీకొని ఆవు చెందిన సంఘటన జిల్లా కేంద్రంలోని శ్రీనివాస టాకీస్ సెంటర్ ప్రాంతంలో శుక్రవారం రాత్రి చోటుచేసుకుంది. ఓ వ్యక్తి తన వ్యక్తిగత పనిపై కారులో వెళ్తూ రోడ్డుపై పడుకుని ఉన్న ఆవును ఢీకొట్టగా అక్కడికక్కడే మృతి చెందింది. బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి దార ఇందుభారతి పోలీసులకు సమాచారం ఇవ్వగా టౌన్ సీఐ గట్ల మహేందర్ రెడ్డి సంఘటన స్థలానికి చేరుకుని పోస్టుమార్టం కోసం పశువుల ఆసుపత్రికి తరలించారు.

క్రీడాకారులకు గాయాలు

కొత్తగూడ: మండలంలోని పొగుళ్లపల్లి ఏకలవ్య మోడల్ గురుకుల పాఠశాలలో జరుగుతున్న క్రీడల్లో అపశృతి చోటుచేసుకుంది. క్రీడల్లో పాల్గొనేందుకు వచ్చిన రాజన్న సిరిసిల్ల జిల్లాకు చెందిన చరణ్, సిద్దార్థ్ జూడో పోటీల్లో పాల్గొన్నారు. ఎదుటి వారితో తలపడే క్రమంలో కింద పడి చేతులకు గాయాలయ్యాయి. ఎంజీఎంకు తరలించి చికిత్స అందిస్తున్నారు.

తీర్పును సమీక్షించాలి

కురవి: టెట్‌పై సుప్రీంకోర్టు తీర్పును సమీక్షించాలని యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ యాకూబ్ అన్నారు. శుక్రవారం మండలంలోని మొగిలిచర్ల, బలపాల, నారాయణపురం, గుండ్రాతిమడుగు(విలేజి), రాజోలు గ్రామాల్లో సంఘం సభ్యత్వ నమోదు నిర్వహించారు. మంజుల, ప్రవీణ్‌కుమార్, బాబు, సురేష్, ఎల్లయ్య, సునీత పాల్గొన్నారు.

కొత్త రైల్వేలైన్‌తో తీవ్రనష్టం

డోర్నకల్: తమ గ్రామాల మీదుగా కొత్తగా నిర్మిస్తున్న రైల్వేలైన్‌తో తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందని డోర్నకల్ మండలం అమ్మపాలెం, తహసీల్దార్ బంజర, ఖమ్మం జిల్లా గరిడేపల్లి రైతులు వాపోతున్నారు. శుక్రవారం వారు మాట్లాడుతూ.. గతంలో డోర్నకల్, ఖమ్మం మార్గంలో మూడో రైలు లైను నిర్మాణంలో భూములు కోల్పోయి నష్టపోయామన్నారు. కొత్త రైల్వేలైన్ నిర్మాణంతో తమకున్న కొద్దిపాటి భూములు కోల్పోయి మరింత నష్టపోయే అవకాశాలు ఉన్నాయన్నారు. రైల్వే అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి రైల్వేలైన్ నిర్మాణానికి ఇతర మార్గాలను అన్వేషించాలని ఈ ప్రాంత రైతులు వేడుకుంటున్నారు.

నేడు విద్యుత్ సరఫరా బంద్

కురవి: మండలంలోని అయ్యగారిపల్లి గ్రామంలోని విద్యుత్ సబ్‌స్టేషన్‌లో మరమ్మతుల కారణంగా నేడు(శనివారం) ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ఏఈ శారద శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

నెహ్రూసెంటర్: జిల్లా కేంద్రంలోని పాతబజారులో నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని విద్యుత్‌శాఖ ఏఈ సంగీత శుక్రవారం తెలిపారు. ఉదయం 8గంటల నుంచి 10గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేయనున్నట్లు తెలిపారు.

జీఓ నంబర్ 2ను రద్దు చేయాలి



మాట్లాడుతున్న ప్రభాకర్

మహబూబాబాద్ అర్బన్: ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయులకు, ఉద్యోగులకు పదోన్నతులలో ఆటకంగా మారిన జీఓ నంబర్ 2ను రద్దు చేయాలని ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చాగంటి ప్రభాకర్ డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో శుక్రవారం ఎస్సీ, ఎస్టీ ఫిజికల్ డైరెక్టర్ల సంఘ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభాకర్ హాజరై మాట్లాడుతూ.. జీఓ నంబర్ 2లోని 4ఏ పాయింట్ అడ్డం పెట్టుకొని ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయులకు, ఉద్యోగులకు రావాల్సిన పదోన్నతులు రాకుండా చేస్తున్నారన్నారు. ఈ సమావేశంలో బాధ్యులు ఐలయ్య, వెంకటేశ్వర్లు, వీరన్న, శంకర్‌నాయక్, రామన్న, శ్రీను, మల్లయ్య పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

నేడు జాతీయ లోక్ అదాలత్

పెద్దవంగర: నేడు నిర్వహించే లోక్ అదాలత్‌ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని ఎస్సై క్రాంతి కిరణ్ ఒక ప్రకటనలో తెలిపారు.

స్పోర్ట్స్ దుస్తుల పంపిణీ



తొర్రూరు రూరల్: మండలంలోని మాటేడు గ్రామ ప్రభుత్వ హైస్కూల్‌కు చెందిన విద్యార్థులకు స్పోర్ట్స్ దుస్తులను మదర్ వలంటరీ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం అందజేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాస్, ఆర్గనైజేషన్ ప్రతినిధులు మహంకాళి సురేందర్, సిరికొండ విక్రమ్‌కుమార్, కాసోజు సాయినాథ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

హుండీ లెక్కింపు

గూడూరు: మండల కేంద్రంలోని శ్రీలక్ష్మీనారాయణస్వామి ఆలయంలో శుక్రవారం హుండీ లెక్కింపు చేశారు. ఆలయ కమిటీ చైర్మన్ ఏపూరు శ్యాంసుందర్‌రెడ్డి, శ్రావణ్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రతినిధులు మేరుగు నరేష్‌గౌడ్, పుల్లూరు శ్రీనివాస్‌గౌడ్, కేదారి లెక్కించారు. గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా రూ.30,445 రాగా, ఆ డబ్బులను ఆలయ ఖాతాలో జమ చేస్తున్నట్లు చైర్మన్ తెలిపారు.

పూర్తిస్థాయి వైద్యులను నియమించాలి

గార్ల: గార్ల సీహెచ్‌సీ ఆసుపత్రిలో పూర్తిస్థాయి వైద్యులను నియమించాలని కోరుతు శుక్రవారం కలెక్టర్ అద్వైత్‌కుమార్ సింగ్‌కు వామపక్షాల నాయకులు వినతిపత్రం అందజేశారు. వినతిపత్రం అందజేసిన వారిలో కందునూరి శ్రీనివాసరావు, కట్టెబోయిన శ్రీనివాసరావు, పెద్దవెంకటేశ్వర్లు, నాగమణి ఉన్నారు.

కనీస సౌకర్యాలు కల్పించాలి

గార్ల: గార్ల రైల్వేస్టేషన్‌లో ప్రయాణికులకు కనీస సౌకర్యాలు కల్పించాలని కోరుతూ శుక్రవారం గార్లకు వచ్చిన రైల్వే అధికారి ఏడీఎన్ ఆంజనేయులుకు గార్ల మండల ప్రయాణికులు వినతిపత్రం అందజేశారు.

జయప్రదం చేయండి

కేసముద్రం: భారత కార్మిక సంఘాల సమాఖ్య ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో ఈనెల 13,14వ తేదీల్లో మండల కేంద్రంలో ఏర్పాటు చేయనున్న రాష్ట్రస్థాయి రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని ఐఎఫ్‌టీయూ రాష్ట్ర కార్యదర్శి ఎం.శ్రీనివాస్ శుక్రవారం తెలిపారు.

ఔషధ మొక్కలతో ఆరోగ్యం

పెద్దవంగర: ఔషధ మొక్కలు మానవాలికి ఎంతో ప్రయోజనం చేకూరుస్తాయని ఎంఈఓ శ్రీనివాస్ తెలిపారు. హైదరాబాద్‌కు చెందిన కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్ సంస్థ వ్యవస్థాపకులు లీలా లక్ష్మారెడ్డి దంపతులు పంపించగా శుక్రవారం మండల కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాల్లో 20 రకాల 100 ఔషధ మొక్కలను నాటారు.

భూసమస్యలపై దృష్టి సారించాలి

డోర్నకల్: గ్రామపాలనాధికారులుగా బాధ్యతలు స్వీకరించిన వారు భూసమస్యలపై దృష్టి సారించాలని తహసీల్దార్ ఇమ్మానియల్ కోరారు. డోర్నకల్ మండలంలోని తొమ్మిది క్లస్టర్లకు నియమితులైన తొమ్మిది మంది గ్రామపాలనాధికారులు శుక్రవారం విధుల్లో చేరారు. కార్యక్రమంలో డీటీ వీరన్న, ఆర్ఐ యాసీన్‌పాషా, సీనియర్ అసిస్టెంట్ నందా పాల్గొన్నారు.

ఆహ్వానపత్రం అందజేత

మరిపెడ రూరల్: ఈనెల 23న మండలంలోని పురుషోత్తమాయగూడెంలో దివంగత నేత, స్నేహ యూత్ వ్యవస్థాపక అధ్యక్షుడు నూకల నరేష్‌రెడ్డి విగ్రహావిష్కరణకు హాజరుకావాలని మాజీ మంత్రి సత్యవతి రాథోడ్, మాజీ ఎంపీ మాలోతు కవితలకు తనయుడు నూకల అభినవ్‌రెడ్డి ఆహ్వానపత్రం అందజేశారు.

చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి

కేసముద్రం: మున్సిపాలిటీ పరిధిలో పాలిటెక్నిక్ కళాశాలలో పోలీసుల ఆధ్వర్యంలో విద్యార్థులకు డ్రగ్స్, గంజాయి, మాదక ద్రవ్యాలపై శుక్రవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై నరేష్ మాట్లాడుతూ.. విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని, చదువుపై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ నర్సయ్య, అధ్యాపకులు పాల్గొన్నారు.

బాధ్యతల స్వీకరణ

మరిపెడ రూరల్: మరిపెడ మండలం ప్రత్యేక అధికారిగా శ్రీమన్నారాయణ శుక్రవారం బాధ్యతలకు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ వేణుగోపాల్‌రెడ్డితోపాటు మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఏపీఓ భీమ్లా నాయక్, సినియర్, జూనియర్ అసిస్టెంట్లు జయ, రమేష్‌బాబు, సౌజన్య పాల్గొన్నారు.

17న విశ్వకర్మ యజ్ఞ మహోత్సవం

మహబూబాబాద్ రూరల్: విరాట్ విశ్వకర్మ పరమేశ్వరుని యజ్ఞ మహోత్సవం ఈనెల 17న జరుగనుందని బ్రహ్మశ్రీ ఎర్రోజు లక్ష్మణాచార్యులు అన్నారు. విరాట్ విశ్వకర్మ పరమేశ్వరుని యజ్ఞ మహోత్సవ కరపత్రాలను జిల్లా కేంద్రంలోని శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వాములవారి ఆలయంలో శుక్రవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో నేలకొండ నాగమనేశ్వరచారి (మణి), దూదికట్ల సోమయ్యచారి, మామిడిపల్లి పూర్ణచందర్, సుదర్శనచారి, తదితరులు పాల్గొన్నారు.

మొక్కలు నాటాలి

మహబూబాబాద్ అర్బన్: ప్రభుత్వ విద్యాసంస్థలో చదువుతున్న ప్రతి విద్యార్థి మొక్కలు నాటాలని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ పొక్కుల సదానంద పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలోని బాలికల జూనియర్ కళాశాలలో శుక్రవారం వనమహోత్సవం నిర్వహించారు. అధ్యాపకులు సాదిక్‌అలీ, పర్వీన్‌బేగం, శ్రీనివాస్, రవికిరణ్, రియాజ్, సురేందర్ పాల్గొన్నారు.

ఎన్‌ఎంఎంఎస్ బుక్స్ అందజేత

మహబూబాబాద్ అర్బన్: మానుకోట మున్సిపల్ పరిధిలోని ఈదులపూసల్లి ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు స్ఫూర్తి ఫౌండేషన్ తెలుగు సేవా సమితి ఆఫ్ నెబ్రాస్కా ఆధ్వర్యంలో శుక్రవారం ఎన్‌ఎంఎంఎస్ బుక్స్‌ను సంఘం అధ్యక్షులు శ్రీధర్‌రెడ్డి అందజేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎం పూజారి వీరయ్య, సోమ గోవర్ధన్, తల్లాడ శ్రీనివాస్‌రావు, సత్యనారాయణరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

'డబుల్' ఇళ్లు కేటాయించాలి

తొర్రూరు రూరల్: నిరుపేదలకు డబుల్‌బెడ్రూం ఇళ్లను కేటాయించాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు జి.నాగయ్య డిమాండ్ చేశారు. శుక్రవారం డివిజన్ కేంద్రంలోని చెర్లపాలెం రోడ్డులో గత ప్రభుత్వం నిర్మించిన డబుల్ బెడ్రూం ఇళ్లను సీపీఎం నాయకులు పరిశీలించారు. కార్యక్రమంలో సీపీఎం పార్టీ నాయకులు బొల్లం అశోక్, ఎండీ యాకూబ్, జమ్ముల శ్రీను, బొల్లం మమత, కొమ్మనబోయిన యాకయ్య, మార్క సాంబయ్య, డొనక దర్గయ్య పాల్గొన్నారు..

సాయుధ పోరాటంలో ఓంకార్ పాత్ర ఎనలేనిది

తొర్రూరు: తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో మద్దికాయల ఓంకార్ పాత్ర ఎనలేనిదని ఎంసీపీఐ రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి తెలిపారు. ఎంసీపీఐ వ్యవస్థాపకులు మద్దికాయల ఓంకార్ శత జయంతిని పురస్కరించుకుని శుక్రవారం డివిజన్ కేంద్రంలో సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కంచ వెంకన్న, కేంద్ర కమిటీ సభ్యుడు జి.నాగయ్య, ఎంసీపీఐ నియోజకవర్గ ఇంఛార్జ్ గుగులోతు అరుణ్‌నాయక్, పాయం చిన్న చంద్రన్న పాల్గొన్నారు.



మాట్లాడుతున్న నాగయ్య

ప్రాణరక్షణలో '108' సేవలు

పెద్దవంగర: ఆత్మహత్యాయత్నం చేసిన ఓ ఆటో డ్రైవర్ ప్రాణాలను 108 సిబ్బంది కాపాడిన సంఘటన శుక్రవారం మండల కేంద్రంలో చోటు చేసుకుంది. వైద్య సిబ్బంది ఈఎంటీ వనజ, పైలట్ సంపత్ తెలిపిన వివరాల ప్రకారం.. తొర్రూరు మండలంలోని అమ్మాపురం గ్రామానికి చెందిన వడ్డెపల్లి రాంబాబు (38) ఆటో నడుపుతూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. అతడికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఏ కారణం చేతనో తెలియదు గానీ పెద్దవంగరలో పురుగుల మందు తాగి ఆటోలో స్పృహ తప్పి కుప్ప కూలాడు. 108 ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ వనజ, పైలట్ సంపత్ హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకొని రాంబాబును తొర్రూరులోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు.